మన
ప్రశ్నించడం కోసం...?
# ప్రజా ప్రతినిధి
తెలుగు దినపత్రిక
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :277 శనివారం ఆగష్టు1 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## ప్రజల మనిషి ఉద్యమ యోధుడు... పెద్ది సుదర్శన్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం

- ఉద్యమ స్ఫూర్తితో ఎదిగిన నాయకుడు
- అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా గుర్తింపు
- అకాల మరణంతో రాజకీయ వర్గాల్లో విషాదం

జూలై 31 (మనప్రజాప్రతినిధి): నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి మరణం ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో తీరని లోటుగా మిగిలింది. ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడిగా, తెలంగాణ ఉద్యమంలో చురుకైన కార్యకర్తగా, నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేసిన ప్రజాప్రతినిధిగా ఆయన ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. గుండెపోటుతో ఐదు రోజులపాటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూయడం పార్టీ శ్రేణులతో పాటు వేలాది మంది అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. పెద్ది సుదర్శన్‌రెడ్డి 1974 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని ఓ రైతు



కుటుంబంలో జన్మించారు. గ్రామీణ వాతావరణంలో పెరిగిన ఆయన చిన్నప్పటి నుంచే ప్రజా సమస్యల పట్ల ఆసక్తి కనబరిచేవారు. విద్యార్థి దశ నుంచే సామాజిక కార్యక్రమాల్లో 2

## లాల్‌దర్వాజాలో శిఖర పూజ



- మహంకాళి ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమం
- పూజల్లో పాల్గొన్న నగర సీపీ వీసీ సజ్జనర్
- 2 వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు
- భక్తులకు సహకరించాలని పోలీసుల విజ్ఞప్తి 2

## పెద్ది సుదర్శన్‌రెడ్డి కన్నుమూత

- గుండెపోటుతో యశోద ఆస్పత్రిలో చికిత్స
- ఐదు రోజుల పోరాటం అనంతరం తుదిశ్వాస
- బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర విషాదం
- తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర



హనుమకొండ, జూలై 31 (మనప్రజాప్రతినిధి): భారత రాష్ట్ర సమితి నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి (52) కన్నుమూశారు. గత ఐదు రోజులుగా గుండెపోటుతో సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం అర్ధరాత్రి 12.50 గంటలకు తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు అధికారికంగా ప్రకటించారు. ఆయన మరణంతో బీఆర్ఎస్ శ్రేణులు, నర్సంపేట నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ నెల 26న హనుమకొండలోని తన నివాసంలో ఉండగా సుదర్శన్‌రెడ్డికి తీవ్ర ఛాతినొప్పి రావడంతో కుటుంబ సభ్యులు సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆయనకు గుండెపోటుతో పాటు కార్డియాక్ అరెస్ట్ సంభవించినట్లు వైద్యులు గుర్తించారు. సుమారు గంటపాటు వైద్యులు తీవ్రంగా శ్రమించి తొమ్మిది సార్లు గుండె పునరుద్ధరణ ప్రక్రియ నిర్వహించిన అనంతరం గుండె స్పందించడంతో మెరుగైన చికిత్స కోసం వెంటనే సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. యశోద ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య బృందం వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించినప్పటికీ ఆయన ఆరోగ్య పరిస్థితిలో ఆశించిన మెరుగుదల కనిపించలేదు. దీర్ఘకాలం స్పృహలోకి రాకపోవడంతో పాటు ఆక్సిజన్ సరఫరాలో అంతరాయం కారణంగా మెదడుకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ఐదు రోజులపాటు మృత్యువుతో పోరాడిన ఆయన చివరకు చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రైతు కుటుంబంలో 1974 ఆగస్టు 6న జన్మించిన పెద్ది సుదర్శన్‌రెడ్డి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొని ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. తొలుత కాంగ్రెస్ పార్టీతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన, 2001లో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరి ఉద్యమ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. అదే ఏడాది నల్లబెల్లి జడ్పీటీసీగా ఎన్నికైన ఆయన అనంతరం 2015లో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2018 శాసనసభ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుంచి విజయం సాధించి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి మరణవార్త తెలిసిన వెంటనే పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ప్రజాసేవలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నర్సంపేట ప్రాంత రాజకీయాల్లో ఆయన మరణం తీరని లోటుగా మిగిలిపోతుందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

## పెద్ది మృతిపై కేసీఆర్ దిగ్భ్రాంతి



హైదరాబాద్, జూలై 31 (మనప్రజాప్రతినిధి): ఉద్యమ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతిపై భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. తానొక ఆప్త మిత్రుడిని, ఉద్యమ సహచరుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ, పెద్ది కుటుంబ సభ్యులకు, పార్టీ శ్రేణులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి భారత రాష్ట్ర సమితి అండగా ఉంటుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పెద్ది ప్రాణాలను కాపాడేందుకు పార్టీ చేసిన ప్రయత్నాలు, వైద్యులు చేసిన కృషి ఫలించకపోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ పరిణామం తనకు తీవ్ర మనోవేదన కలిగించిందని తెలిపారు. తెలంగాణనే శ్వాసగా భావిస్తూ నీతి, నిజాయతీతో ప్రజా జీవితాన్ని కొనసాగించిన నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి అని కేసీఆర్ కొనియాడారు. తెలంగాణ ఉద్యమ లక్ష్యాల సాధన కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై పనిచేసిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేటలో భారత రాష్ట్ర సమితి జెండాను ఎగురవేసిన ధీరుడిగా పెద్ది సుదర్శన్‌రెడ్డిని కేసీఆర్ అభివర్ణించారు. ఉద్యమ కాలం నుంచి చివరి శ్వాస వరకు గులాబీ జెండా నీడలోనే ఆయన రాజకీయ ప్రస్థానం కొనసాగిందని గుర్తు చేశారు. పార్టీ బలోపేతానికి ఆయన విశేషంగా కృషి చేశారని తెలిపారు. ఉద్యమంలోనూ, నియోజకవర్గ అభివృద్ధిలోనూ పెద్ది తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని కేసీఆర్ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన సేవలందించారని పేర్కొన్నారు. పార్టీపట్ల అపారమైన విధేయతతో, అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి మరణం భారత రాష్ట్ర సమితికి తీరని లోటని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయాలను పార్టీ కార్యకర్తలు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పెద్ది అందించిన సేవలు, ఉద్యమ స్ఫూర్తి పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొంటూ ఆయనకు ఘన నివాళులర్పించారు.

## కావేరిపై అఖిలపక్ష సమావేశం

- రైతుల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని కర్ణాటక ప్రభుత్వం
- ఆగస్టు 2న అఖిలపక్ష సమావేశం నిర్వహణ
- కావేరి జల వివాదంపై ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటన
- విధానసౌధలో మంత్రులతో కలిసి మీడియా సమావేశం




2

## నాలుగంతస్తుల భవనం నేలమట్టం

- దుర్ఘటనలో 9 మంది దుర్మరణం
- మరమ్మతుల సమయంలోనే ఘటన
- శిథిలాల తొలగింపు కొనసాగింపు

ముంబై, జూలై 31 (మనప్రజాప్రతినిధి): మహారాష్ట్రలోని ముంబై సమీపంలోని భీవండిలో గురువారం అర్ధరాత్రి జరిగిన విషాద ఘటనలో నాలుగంతస్తుల భవనం కుప్పకూలి తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనతో



2

# ప్రజల మనిషి ఉద్యమ యోధుడు... పెద్ది సుదర్శన్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం

మెదటి పేజీ తరువాయి చురుకుగా పాల్గొంటూ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకున్నారు. గ్రామీణ ప్రజల జీవన పరిస్థితులను దగ్గరగా చూసిన అనుభవమే తన రాజకీయ జీవితానికి పునాదిగా మారిందని ఆయన పలుమార్లు పేర్కొన్నారు.రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీతో ప్రారంభించిన సుదర్శన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం ఊపందుకున్న సమయంలో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షకు మద్దతు తెలుపుతూ 2001లో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. ఉద్యమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామాలు, మండలాల్లో ప్రజలను చైతన్యపరిచారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం నిర్వహించిన అనేక కార్యక్రమాలు, సభలు, నిరసనల్లో పాల్గొని ఉద్యమ నాయకుడిగా గుర్తింపు పొందారు.



ఉద్యమ సమయంలో ఆయన చూపిన చొరవ పార్టీ నాయకత్వం దృష్టిని ఆకర్షించింది. ప్రజల్లో ఉన్న ఆదరణతో నల్లబెల్లి జడ్పీటీసీగా ఎన్నికై స్థానిక పాలనలో తనదైన ముద్ర వేశారు. గ్రామీణ అభివృద్ధి, తాగునీరు, రహదారులు, విద్య, వ్యవసాయ రంగాలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండేవారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు తరచూ గ్రామాల్లో పర్యటిస్తూ నేరుగా ప్రజలతో మాట్లాడే అలవాటు ఆయనకు ఉండేది. ప్రజాప్రతినిధి అంటే ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన నమ్మకం.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆయనకు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఆ పదవిలో పనిచేసిన సమయంలో ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతానికి పలు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా అధికారులతో సమన్వయం చేస్తూ తన బాధ్యతలను నిర్వర్తించారు. పరిపాలనా అనుభవాన్ని పెంపొందించుకున్న ఆయన తర్వాత ఎన్నికల రాజకీయాల్లో మరింత బలంగా నిలిచారు. 2018 శాసనసభ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుంచి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టిన ఆయన నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు. రహదారులు, తాగునీటి సదుపాయాలు, సాగునీటి సమస్యలు, విద్య, వైద్యం వంటి అంశాలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షిస్తూ ప్రజల సమస్యలను శాసనసభలో ప్రస్తావించారు. నియోజకవర్గ ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పేరు తెచ్చుకున్నారు.రాజకీయాల్లో విభేదాలు సహజమైనప్పటికీ వ్యక్తిగత సంబంధాలను కొనసాగించే నాయకుడిగా సుదర్శన్‌రెడ్డి గుర్తింపు పొందారు. అన్ని పార్టీల నాయకులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించేవారని ఆయనతో కలిసి పనిచేసిన నాయకులు చెబుతున్నారు. కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా చూసుకునే స్వభావం కారణంగా పార్టీ శ్రేణుల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. ప్రజాసేవతో పాటు వ్యవసాయ రంగంపైనా ఆయనకు ప్రత్యేక ఆసక్తి ఉండేది. రైతు కుటుంబంలో జన్మించిన కారణంగా వ్యవసాయ సమస్యలపై మంచి అవగాహన కలిగి ఉండేవారు. రైతుల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, సాగునీరు, పంటల కొనుగోలు, మద్దతు ధర వంటి అంశాలపై తరచూ స్పందించేవారు. రైతు సంక్షేమమే గ్రామీణ అభివృద్ధికి పునాది అనే అభిప్రాయాన్ని ఆయన ఎప్పుడూ వ్యక్తం చేసేవారు.గుండెపోటుతో అస్వస్థతకు గురైన తర్వాత ఐదు రోజులపాటు వైద్యులు తీవ్రంగా శ్రమించినప్పటికీ ఆయన ప్రాణాలను కాపాడలేకపోయారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమ సహచరులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను, ప్రజా జీవితంలో చూపిన నిబద్ధతను గుర్తు చేసుకుంటూ పలువురు నివాళులర్పించారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి మరణంతో నర్సంపేట రాజకీయాల్లో ఒక కీలక అధ్యాయం ముగిసినట్లయింది. ఉద్యమకారుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం ప్రజాప్రతినిధిగా కొనసాగి వేలాది మంది ప్రజల మన్ననలు పొందింది. ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయుడిగా నిలిచిపోతారు. తెలంగాణ ఉద్యమం, ప్రజాసేవ, రాజకీయాల్లో ఆయన అందించిన సేవలు ఆయనను ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలబెడతాయి.

హైదరాబాద్, జూలై 31 (మనప్రజాప్రతినిధి): ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి ఆలయంలో శుక్రవారం శిఖర పూజ, ధ్వజారోహణ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ప్రతి ఏడాది బోనాల ఉత్సవాల్లో నగర పోలీస్ కమిషనర్ పాల్గొనడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ లాల్‌దర్వాజా మహంకాళి ఆలయానికి 120 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉందని తెలిపారు. ఆషాఢ మాసంలో జరిగే బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయమని పేర్కొన్నారు. ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని, లాల్‌దర్వాజా బోనాలను కూడా



విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.ఉత్సవాల నిర్వహణలో భాగంగా జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్, రహదారులుభవనాల శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించినట్లు సీపీ వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, దక్షిణ మండల పోలీసుల ఆధ్వర్యంలో అదనపు బలగాలను మోహరించి భద్రతను మరింత పటిష్ఠం చేసినట్లు తెలిపారు. బోనాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని సజ్జనర్ చెప్పారు. సుమారు రెండు వేల మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈవ్‌టీజింగ్, గొలుసు లాక్కోవడం, జేబుదొంగతనాలు వంటి ఘటనలు జరగకుండా నేర విభాగం, షీ టీమ్స్ ఆధ్వర్యంలో 24 గంటల పాటు ప్రత్యేక నిఘా కొనసాగుతోందని వివరించారు.భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తున్నారని, భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ సత్యనారాయణ, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఉత్సవాల ప్రధాన అధికారి ఈ. శ్రీనివాసరావుతో పాటు పలువురు అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కావేరిపై అఖిలపక్ష సమావేశం

బెంగళూరు, జూలై 31 (మనప్రజాప్రతినిధి): కావేరి జలాల అంశంలో కర్ణాటక రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలుసుకు నేందుకు ఆగస్టు 2న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విధానసౌధలో

మెదటి పేజీ తరువాయి



నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. కావేరి జలాల పంపిణీ అంశం రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన విషయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని పరిణామాలను నిశితంగా పరిశీలిస్తోందని తెలిపారు.ఈ అంశంపై సమగ్ర చర్చ జరిపేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అన్ని రాజకీయ పార్టీల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తామని తెలిపారు. రాష్ట్ర రైతుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చట్టపరంగా, పరిపాలనాపరంగా అవసరమైన అన్ని చర్యలు చేపడతామని పేర్కొన్నారు.విధానసౌధలో జరిగిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి జి. పరమేశ్వర, జలవనరుల శాఖ మంత్రి రామలింగారెడ్డి పాల్గొన్నారు. కావేరి జల వివాదానికి సంబంధించిన ప్రస్తుత పరిస్థితులపై వారు కూడా చర్చించినట్లు సమాచారం. కావేరి జలాల అంశంపై రాష్ట్ర ప్రజలు, రైతుల ప్రయోజనాలకే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి స్పష్టం చేశారు. అఖిలపక్ష సమావేశం అనంతరం తీసుకునే నిర్ణయాలపై తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు

## నాలుగంతస్తుల భవనం నేలమట్టం

మెదటి పేజీ తరువాయి



ఆ ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, విపత్తు నిర్వహణ బృందాలు వెంటనే సహాయక చర్యలు చేపట్టాయి. ప్రమాదానికి గురైన భవనంలో మొత్తం నాలుగు అంతస్తులు ఉండగా, ప్రతి అంతస్తులో 12 గదుల చొప్పున మొత్తం 48 గదులు ఉన్నాయి. భవనం శిథిలావస్థకు చేరిందని గుర్తించిన మున్సిపల్ అధికారులు ఇటీవలే మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ పనులు కొనసాగుతున్న సమయంలోనే భవనం ఒక్కసారిగా కుప్పకూలింది.ప్రమాదానికి కొద్ది గంటల ముందే భవనం నుంచి విరిగిపడుతున్న శబ్దాలు వినిపించడంతో స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అధికారులు భవనంలో నివసిస్తున్న కొన్ని కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మిగిలిన వారిని బయటకు తీసుకువచ్చే ప్రయత్నాలు కొనసాగుతుండగానే భవనం కూలిపోవడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. భవనం కూలిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసు బృందాలు, విపత్తు నిర్వహణ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు భారీ యంత్రాలను వినియోగించారు. ఇప్పటివరకు తొమ్మిది మంది మృతదేహాలను వెలికితీయగా, పలువురిని గాయాలతో సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండే అవకాశం ఉండటంతో గాలింపు ముమ్మరం చేశారు. భవనం కూలిపోవడానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు ప్రారంభించిన అధికారులు, నిర్మాణ నాణ్యతతో పాటు మరమ్మతు పనుల పరిస్థితులను కూడా పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అధికారులు తెలిపారు. భీవండిలో శిథిలావస్థలో ఉన్న ఇతర భవనాలపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని స్థానిక యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం



## ఏపీలో 45 లక్షల ఓట్లు తొలగింపు

-ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసిన ఎన్నికల సంఘం
-మరణాలు, వలసలు, ద్వంద్వ నమోదుతో పేర్ల తొలగింపు
-ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు అవకాశం
-అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

3

## రాహుల్‌పై విజయసాయి వ్యాఖ్యలు

-భాషా నైపుణ్యాలపై మాజీ ఎంపీ విమర్శలు
-ప్రజల భాషలో మాట్లాడితేనే రాజకీయ విజయం అన్న అభిప్రాయం
-హిందీలో సహజత్వం లేదని వ్యాఖ్య
-సామాజిక మాధ్యమ వేదికగా స్పందన



అమరావతి, జూలై 31 (మనప్రజాప్రతినిధి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాషా నైపుణ్యాలపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి విమర్శలు చేశారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన ఆయన, భారత రాజకీయాల్లో ప్రజలతో మమేకం కావాలంటే వారు మాట్లాడే భాషలో సహజంగా సంభాషించే సామర్థ్యం అవసరమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇంగ్లీష్‌లో చక్కగా మాట్లాడతారని, అయితే భారత రాజకీయాల్లో విజయం సాధించాలంటే ప్రజలు రోజువారీగా ఉపయోగించే భాషలో ప్రావీణ్యం ఉండాలని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఆయన హిందీ ప్రసంగాల్లో సహజత్వం కనిపించదని వ్యాఖ్యానించారు.రాహుల్ గాంధీ మాట్లాడే హిందీలో ఇంగ్లీష్ ప్రభావం, యాస స్పష్టంగా కనిపిస్తాయని, స్థానిక నుడికారాలు, జాతీయాలు తక్కువగా ఉంటాయని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆయన ఇంగ్లీష్‌లో ఆలోచించి హిందీలో మాట్లాడుతున్నట్లుగా అనిపిస్తుందని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ కారణంగానే రాహుల్ గాంధీ సామాన్య ప్రజలతో పూర్తిస్థాయిలో అనుసంధానం కాలేకపోతున్నారని విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజల భాషలో మాట్లాడగలిగే నాయకత్వమే ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు.భారత రాజకీయాల్లో ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఏర్పరచుకోవాలంటే వారి భాష, సంస్కృతి, నుడికారాన్ని అర్థం చేసుకుని సంభాషించడం కీలకమని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ అంశంలో రాహుల్ గాంధీ వెనుకబడ్డారని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై విజయసాయిరెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. భాషా ప్రావీణ్యం, ప్రజలతో అనుసంధానం వంటి అంశాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చకు దారితీశాయి.

# ఏపీలో 45 లక్షల ఓట్లు తొలగింపు




అమరావతి, జూలై 31 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక ముమ్మర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ అనంతరం భారత ఎన్నికల సంఘం ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 45 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ వెల్లడించారు. మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేసుకున్న వారి పేర్లను తొలగించినట్లు తెలిపారు. సీఈఓ వివరాల ప్రకారం మొత్తం తొలగించిన ఓట్లలో 22.30 లక్షల మంది శాశ్వతంగా చిరునామా మారిన లేదా అందుబాటులో లేని వారివి కాగా, 15.22 లక్షల మంది మరణించిన వారి పేర్లు ఉన్నాయి. అలాగే ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు నమోదు చేసుకున్న 7.37 లక్షల మంది పేర్లను కూడా జాబితా నుంచి తొలగించారు. ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియను జూన్ 15 నుంచి జూలై 24 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించారు. రాష్ట్రంలో నమోదైన 4,16,27,694 మంది ఓటర్లలో 3.71 కోట్ల మంది (89.22 శాతం) నుంచి బూత్ స్థాయి అధికారులు ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించారు. మిగిలిన 44.89 లక్షల మంది తమ చిరునామాల్లో అందుబాటులో లేకపోవడం, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం, ఫారాలు సమర్పించకపోవడం లేదా ఓటరుగా కొనసాగేందుకు ఆసక్తి చూపకపోవడం వల్ల వారి వివరాలు సేకరించలేకపోయినట్లు అధికారులు తెలిపారు. జాబితా నుంచి పేర్లు తొలగిపోయిన అర్హులైన ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఈఓ స్పష్టం చేశారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. అర్హులైన వారు నిర్దేశిత ప్రకటన పత్రంతో పాటు ఫారం-6 సమర్పించి తమ పేర్లను తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు ఉన్న వారు తమకు కావాల్సిన ఒకే ప్రాంతంలో ఓటును కొనసాగించుకోవచ్చని వివరించారు. తొలగించిన ఓటర్ల వివరాలను రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్ఓ, ఏఈఆర్ఓ కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లలో కూడా ఈ జాబితాలు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సెప్టెంబర్ 28 వరకు పరిశీలించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక సవరణ ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, 46,397 మంది బీఎల్ఓలు సమన్వయంతో పనిచేశారని వివేక్ యాదవ్ అభినందించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు కూడా చురుకుగా పాల్గొన్నాయని, బూత్ స్థాయి ఏజెంట్ల సంఖ్య గతంలో 68,868 ఉండగా ప్రస్తుతం 1,27,868కు పెరిగిందని తెలిపారు. అక్టోబర్ 3న రాష్ట్ర తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు

# తృటిలో తప్పిన పెను ప్రమాదం




మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం.చేర్యాల పట్టణంలోని అంగడి బజార్‌ఆకునూరు రహదారిపై శుక్రవారం చోటుచేసుకున్న పెట్రోల్ ట్యాంకర్ ఘటన మరోసారి రహదారి దుస్థితిని, అధికారుల,పాలక వర్గాల,నిర్లక్ష్యాన్ని ప్రశ్నించేలా చేసింది.గుంతలతో నిండిన రహదారిలో లోడ్‌తో వెళ్తున్న పెట్రోల్ ట్యాంకర్ ఒక్కసారిగా పక్కకు ఒరిగి తృటిలో భారీ ప్రమాదం తప్పింది.ఇటీవల జరిగిన చేర్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో,రహదారిపై భారీ గుంతలు ఉండటంతో వాహనదారులకు ప్రమాదం జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు.అయితే ఆ తీర్మానం అమలుకాకముందే ఈ ప్రమాదం చోటుచేసుకోవడం గమనార్హం.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం,గుంతలో చక్రం దిగడంతో పెట్రోల్ ట్యాంకర్ ఒకవైపుకు ఒరిగింది. అదృష్టవశాత్తూ ట్యాంకర్ పూర్తిగా బోల్తా పడకపోవడంతో పాటు ఇంధనం లీక్ కాకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది.లేకపోతే ఇరువైపులా రోడ్డుకు ఇరువైపులా ఇండ్లు జనసంచారం ఎక్కువగా ఉండే ఈ మార్గంలో తీవ్ర ప్రాణ,ఆస్తి నష్టం జరిగేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా అక్కడ నివసించే ప్రజలుమాట్లాడుతూ,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడమే కాకుండా రహదారిని తక్షణమే మరమ్మతు చేయాలని, అలాగే ఈ రోడ్డు విస్తరణ కూడా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.కేవలం బోర్డులు పెడితే సమస్య పరిష్కారం కాదని,గుంతలను పూడ్చి రహదారిని సురక్షితంగా మార్చాలని కోరుతున్నారు.“ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు... ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలి“ అని స్థానికులు అధికారులను,పాలకవర్గాన్ని,కోరుతున్నారు.ఈ ఘటనను హెచ్చరికగా తీసుకుని సంబంధిత అధికారులు,పాలకవర్గం వెంటనే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ ఉద్యమ యోధుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి

## -ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు
## -తెలంగాణ ఉద్యమంలో చెరగని ముద్ర వేసిన నాయకుడు
## -ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను
## -వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

మనప్రజాప్రతినిధి// దినపత్రిక,జనగామ :జనగామ నియోజకవర్గం.తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు,నర్సంపే ట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,గుండెపోటుకు గురై గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడవడం అత్యంత బాధాకరమని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి తో తనకు ఎంతో సన్నిహిత అనుబంధం ఉందని పేర్కొన్నారు. ఎన్నో సందర్భాల్లో పార్టీ బలోపేతం,ప్రజా సమస్యల పరిష్కారంపై కలిసి పనిచేసిన జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేనివని పల్లా రాజేశ్వర్ రెడ్డి,భావోద్వేగంతో గుర్తు చేసుకు న్నారు.పెద్ది సుదర్శన్ రెడ్డి,తెలంగాణ ఉద్యమంలో తొలి నుంచి చివరి వరకు క్రియాశీలకంగా పనిచేసిన నిబద్ధత కలిగిన ఉద్యమ నాయ కుడని,ప్రజల కోసం నిరంతరం పోరాడిన ప్రజానాయకుడని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలు, ఉద్యమ స్ఫూర్తి,పార్టీ పట్ల చూపిన అంకితభావం ఎప్పటికీ చరిత్రలో



నిలిచిపోతాయని పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధిగా,పార్టీ నాయకుడిగా,ఉద్యమకారుడిగా ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ వేలాది మంది కార్యకర్త లకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు.ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే కాకుండా తెలంగాణ ఉద్య మానికి,నర్సంపేట ప్రాంత ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.భగవంతుడు పెద్ది సుదర్శన్ రెడ్డి,ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ..వారి కుటుంబ సభ్యులకు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు,అభిమానులకు,పార్టీ శ్రేణులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కుల దుహంకరణ సమాజానికి సవాళ్లు




మనప్రజప్రతినిధి// చేగుంట జూలై 31:చేగుంట మండలంలోని బోనాల గ్రామంలో, శుక్రవారం చేగుంట తహసిల్దార్ బల్ లక్మి ఆదేశాల మేరకు,కార్యాలయం సినియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ , చేగుంట ఎస్ ఐ 2,బిక్య నాయక్,సర్పంచ్ ఎర్రగొల్ల సుకన్య నాగులు,ఆధ్వర్యంలో బోనాల గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ కులస్తులను కులం పేరుతో దూషించిన, గుడిలో రాకుండా అడ్డుపడిన, వారి పైన, ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేస్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరుపున 50 వేల రూపాయలు నగదు., విదేశీ చదువుల. కొరకు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది, అన్నారు, ఈ కార్యక్రమం లో చేగుంట, ఎస్ ఐ 2, బిక్య నాయక్,ఆర్ఐ, ఉపసర్పంచ్ , మండల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ సెక్రెటరీ మౌనిక , గ్రామ రెవిన్యూ ఆఫీసర్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# టస్కా మెదక్ పట్టణ కమిటీకి ఏకగ్రీవ ఎన్నికలు



మనప్రజప్రతినిధి// తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూలై 31 తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టస్కా) మెదక్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో జిల్లా అధ్యక్షుడు శివకృష్ణమూర్తి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 20262028 కాలానికి టస్కా మెదక్ పట్టణ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ ఎన్నికల అధికారిగా, జిల్లా జాయింట్ సెక్రటరీ త్యార్ల సత్యనారాయణ పరిశీలకుడిగా వ్యవహరించారు.ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో గూడూరి శంకర్ అధ్యక్షుడిగా, టి. వెన్సెంట్ కార్యదర్శిగా, టి. రవీందర్ ఆర్థిక కార్యదర్శిగా, ఎం. యాదగిరి ఉపాధ్యక్షుడిగా, డి.జె. ఛాంబర్లిన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు సంఘ అభివృద్ధి, వృద్ధుల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో టస్కా సభ్యులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

# మున్నూరు కాపు సంఘం బోనాలు



సదాశివపేట//(మనప్రజా ప్రతినిధి) :సదాశివపేట పట్టణంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన బోనాల మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పోతురాజుల ఆట పాటలు, విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతి ఇంటినుండి రెండు బోనాల చొప్పున 80 కుటుంబాలు అమ్మవారికి దాదాపుగా 100 కు పైచిలుకు బోనాలకు దుర్గమాతాకు సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు హాజరై ప్రత్యేక బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు పులిమామిడి రాజును శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘం సభ్యులందరూ ఐకమత్యంతో తొలిసారిగా బోనాల మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని దుర్గామాతను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ వైద్యం గోపి ప్రియాంక పవన్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సిద్దాపురం సత్యనారాయణ, గంట శివన్న, ప్రధాన కార్యదర్శి వెంకట్, కాసాల రాము, చీలం సురేష్, సుభాష్, ఖర్చర్ల హరీష్, నరేష్, రాగం అనిల్, వేణు, నాగరాజు, చెప్యాలా అనిల్, అలుగోల సతీష్, గోపాల్, గంట శ్రీనివాస్, శేఖర్, వెంకట్ తో పాటు సంఘం నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 4 రోజుల జ్యుడీషియల్ రిమాండ్



మున్నిపల్లి (మన ప్రజా ప్రతినిధి):మునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ & డ్రైవ్ తనిఖీలలో పట్నుశెట్టి సంగమేశ్వర్, తండ్రి సంగప్ప, నివాసం: మాన్సాన్‌పల్లి గ్రామం, మునిపల్లి మండలంమద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. బ్రెత్ అనలైజర్ పరీక్షలో అతని రక్తంలో 550 ఎంజి /100 మాల్ బ్యాక్ (బ్లడ్ ఆల్కహాల్ కంటెంట్ ) నమోదైంది.సదరు నిందితుడిని గౌరవ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి లక్ష్మీ కళ గారి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం 4 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. అనంతరం నిందితుడిని కేంద్ర కారాగారం, సంగారెడ్డికు తరలించారు.ఈ సందర్భంగా మునిపల్లి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అలా చేస్తే మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడపవద్దు సురక్షితంగా ప్రయాణించండి, కుటుంబాన్ని కాపాడండి

# వీబీజీ రామ్ జీ ఉద్యోగుల సమస్యలపై నిరసన



నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక) :కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వీబీజీ రామ్ జీ ఉపాధి పథకం క్రింద పని చేస్తున్న ఉద్యోగులు తమ సమ్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం కార్యాలయం ఎదుట పెన్ డౌన్, షట్ డౌన్ కార్యక్రమం చేపడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయడం కోసం బీబీజీ రామ్జీ ఉద్యోగులు కీలక పాత్ర పోసిస్తూ నిరంతర సేవలందిస్తున్నట్లు తెలిపారు. మా శ్రమకు తగిన వేతనం లేకపోవడంతో ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి మా న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలని, శ్రమకు తగిన పే స్కేల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేంత వరకు శాంతియుతంగా తమ నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీఓ శేఖర్, ఈసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్ రెడ్డి, వేణుగోపాల్, రాంబాబు, కంప్యూటర్ ఆపరేటర్ నగేశ్, అశ్వినీ తదితరులు ఉన్నారు

# నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



మనప్రజాప్రతినిధి అక్బర్పేట్ భూంపల్లి మండల్ సిద్దిపేట జిల్లా :మండలంలోని నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి: కుమారస్వామినాసిరకం పనులు చేసి ప్రభుత్వానికి లక్షల రూపాయల నష్టం కలిగించిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అక్బర్‌పేట భూంపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కూతూరు కుమారస్వామి డిమాండ్ చేశారు.ఇటీవల రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన మురికి కాల్వను ఆయన పరిశీలించారు. చిన్నపాటి వర్షానికే మురికి కాల్వ కూలిపోవడం పనుల నాణ్యత లోపానికి నిదర్శనమని అన్నారు. ప్రజాధనాన్ని వృథా చేసిన బాధ్యులపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత కాంట్రాక్టర్‌తో పాటు నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా ధనంతో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టాలని కుమారస్వామి డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ఈ ఎన్ సి ఇరిగేషన్ శాఖ వారి ఆధ్వర్యంలో బ్యాక్ లాక్ వేకెన్సీస్ మరియు రోల్ ఆఫ్ రిజర్వేషన్ పై సమీక్ష సమావేశం



మనప్రజాప్రతినిధి అక్బర్ పేట్ భూంపల్లి మండల్.సిద్దిపేట జిల్లా.తెలంగాణ రాష్ట్ర ఈ ఎన్ సి ఇరిగేషన్ శాఖ వారి ఆధ్వర్యంలో బ్యాక్ లాక్ వేకెన్సీస్ మరియు రోల్ ఆఫ్ రిజర్వేషన్ పై సమీక్ష సమావేశం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ.బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ...రోల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు ప్రమోషన్ల విషయాలలో పప్పు దారి పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు కమ్యూనిటీల వారిగా సంబంధిత ఉద్యోగులందరికీ దక్కాల్సిన ప్రమోషన్లు బ్యాక్లాగ్ వేకెన్సీస్ మరియు రిజర్వేషన్ పకడ్బందీగా అమలు చేయాలని ఈఎంసి చీఫ్ ఇరిగేషన్ గారికి ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటికే ఇరిగేషన్ శాఖలో అన్యాయం జరిగిన ఉద్యోగులందరికీ కేవలం 10 రోజులలో మాత్రమే సమస్యకు పరిష్కారం కల్పించి ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆఫీస్ కి నివేదిక అందించాలని సూచించారు.అపోలో రిజర్వేషన్ అక్కడ బందీగా మెయింటైన్ చేస్తూ అమలుపరచాలని కోరారు.సంబంధిత ఉద్యోగులకు సీనియారిటీ ప్రకారం కమ్యూనిటీ ప్రకారం ఇవ్వాల్సిన ప్రమోషన్లు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. ఎస్సీ ఎస్టీల తరఫున లిజనింగ్ ఆఫీసర్ని తక్షణమే నియమించాలని ఆదేశించారు.ఉద్యోగుల తరఫున సప్తై నిధులు తప్పుదోవ పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు తలపెట్టిన నేరుగా ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయాన్ని సందర్శించాలని కమిషన్ అండగా ఉంటుందని న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎస్సీ ఎస్టీల జీవ ప్రకారం టెండర్ వేయాలని సూచించారు.కమిషన్ సూచించిన సూచనలు మేరకు ఈఎంసి చీఫ్ ని సంబంధిత ఆదేశాలు సంబంధిత అధికారులకు జారీ చేయాలని తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బిఅనంతరం చైర్మన్ వెంకటయ్య ని ఇఎన్సి అడ్మిన్ టి.శ్రీనివాస్ మరియు ఇతర ఏఎన్సి అధికారులు షల్వాత సన్మానం చేసి మెమోటోను అందజేసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమీక్ష సమావేశంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ ,జిల్లా శంకర్,రాంబాబు నాయక్,ఏఎన్సి అడ్మిన్ టి.శ్రీనివాస్ , ఈఎంసి జనరల్ రమేష్ బాబు,డిప్యూటీ ఈఎంసి చందర్రావు,ఎస్సీ ఎస్టీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్, హైదరాబాద్ ఏడిఎస్సీ కార్పొరేషన్ చరణ్ దాస్, దళిత నాయకులు బిట్ల వెంకటేష్, డిబిఎఫ్ శంకర్, ఈఎంసి అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చీటకోడూరు రిజర్వాయర్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను,సందర్శించిన మున్సిపల్ చైర్మన్ బాలమణి శ్రీనివాస్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జనగామ పట్టణ కేంద్రంలోని చీటాకోడు రిజర్వాయర్ సమీపంలో ఉన్న వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి,సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ప్లాంట్‌లో జరుగుతున్న నీటి శుద్ధి ప్రక్రియ,యంత్రాల పనితీరు,నగర ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటి నాణ్యత,నిర్వహణ వ్యవస్థలను పరిశీలించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన తాగునీటిని నిరంతరం అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.వర్షాకాలం నేపథ్యంలో తాగునీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని,అవసరమైన పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సురక్షితమైన తాగునీటి సరఫరా అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,ఇంజనీరింగ్ సిబ్బంది,వాటర్ వర్క్స్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితంలో ఉద్యోగ విరమణ సహజం



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూలై 31:మెదక్ జిల్లా పోలీస్ శాఖలో 36 ఏళ్ల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన ఏఎస్సై తుకారాం ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ముఖ్యఅతిథిగా హాజరై తుకారాంను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1992లో పోలీస్ కానిస్టేబుల్‌గా ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎంపికైన తుకారాం, తన 36 ఏళ్ల సర్వీస్ కాలంలో వివిధ పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహించడంతో పాటు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లోనూ అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని తెలిపారు.తనకు కేటాయించిన ప్రతి బాధ్యతను నిబద్ధతతో, క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ సర్వీస్ కాలంలో ఎలాంటి రిమార్క్ లేకుండా విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. పోలీస్ శాఖకు తుకారాం అందించిన సేవలు అమూల్యమైనవని, ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని ఎస్పీ కొనియాడారు.ఉద్యోగ జీవితంలో ఉద్యోగ విరమణ సహజమని, అయితే పోలీస్ శాఖలో పనిచేసిన వారితో ఏర్పడిన అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని ఎస్పీ అన్నారు. పోలీసులంతా ఒక కుటుంబం లాంటివారని, ఉద్యోగ విరమణ అనంతరం కూడా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.తుకారాంకు రావాల్సిన అన్ని రకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీస్ శాఖను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు.భగవంతుడు తుకారాంకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఉద్యోగ విరమణ అనంతరం మిగిలిన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. పోలీస్ శాఖ తరపున తుకారాంకు, ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఏఎస్సై తుకారాం మాట్లాడుతూ.. తన ఉద్యోగ జీవితంలో పోలీస్ శాఖ అధికారులు, సహచర సిబ్బంది అందించిన సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసిన అనుభవాలు, సహచరులతో ఉన్న అనుబంధం జీవితాంతం గుర్తుండిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఏఎస్సై తుకారాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేద్దాం



నేరేడుచర్ల, (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) :తెలంగాణ పోరాట యోధులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి చెందడం బాధాకరమని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దాంమని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉధ్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉధ్యమాలలో ఆయన చేసిన పోరాటం మరవలేనిదన్నారు. ఆయన స్మృతులను మా గుండెల్లో పదిలంగా దాచుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు పంగ శ్రీను, మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ గిరిజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు లావుడ్యా శ్రీనునాయక్, రామ్ సైదులు, తకెళ్ళ నాగార్జున, శ్రీకాంత్, శంకర్, గౌతమ్ తదితరులు ఉన్నారు.

# భద్రాచల పుణ్యక్షేత్ర ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా రోహిత్ రాజు ఐపీఎస్‌గోదావరి వరదల నేపథ్యంలో నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పరిసరాల్లో కొనసాగుతున్న ఆలయ నిర్మాణ పనులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, గోదావరి వరదల నేపథ్యంలో తీసుకుంటున్న భద్రతా చర్యల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని సమీక్ష నిర్వహించారు.గోదావరి నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో నిర్మాణ పనుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే నిర్మాణ సామగ్రి, యంత్రాలు, విద్యుత్ పరికరాలను భద్రంగా ఉంచడంతో పాటు వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.భద్రాచలానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, అత్యవసర మార్గాలను అందుబాటులో ఉంచడం, రద్దీ ప్రాంతాల్లో పోలీసు బందోబస్తును మరింత పటిష్ఠం చేయడం, నిర్మాణ పనుల వల్ల వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయడం వంటి అంశాలపై కూడా సంబంధిత అధికారులతో సమీక్షించారు. వరద పరిస్థితుల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపు అమలు చర్యల గురించి ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని సూచించారు.భక్తులు, ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, ఆలయ